ChimataMusic.com

## పలికినదీ.. పిలిచినదీ..

**చిత్రం: సీతా రాములు (1980)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

పలికినదీ.. పిలిచినదీ..

పరవశమై నవమోహన రాగం..

పలికినదీ.. పిలిచినదీ..

పరవశమై నవమోహన రాగం..

పలికినదీ.. పిలిచినదీ..

**చరణం 1:**

గగనాంగనాలింగనోత్సాహియై..

జగమెల్ల పులకించె సుమగుచ్ఛమై..

గగనాంగనాలింగనోత్సాహియై..

జగమెల్ల పులకించె సుమగుచ్ఛమై..

మమతలు అల్లిన పెళ్ళిపందిరై..

మమతలు అల్లిన పెళ్ళిపందిరై..

మనసులు వీసిన ప్రేమ గంధమై..

పలికినదీ..పిలిచినదీ..

పరవశమై నవమోహన రాగం..

పలికినదీ..పిలిచినదీ..

**చరణం 2:**

గంగా తరంగాల సంగీతమై..

కమనీయ రమణీయ యువగీతమై..

గంగా తరంగాల సంగీతమై..

కమనీయ రమణీయ యువగీతమై..

కలిమికి లేమికి తొలి వివహామై..

కలిమికి లేమికి తొలి వివహామై..

యువతకు నవతకు రసప్రవాహమై..

పలికినదీ..పిలిచినదీ..

పరవశమై నవమోహన రాగం..

పలికినదీ..పిలిచినదీ..

**చరణం 3:**

మలయాద్రి పవనాల ఆలాపనై..

మధుమాస యామిని ఉద్దీపనై..

మలయాద్రి పవనాల ఆలాపనై..

మధుమాస యామిని ఉద్దీపనై..

అనురాగానికి ఆది తాళమై..

**అనురాగానికి ఆది తాళమై..**

**ఆనందానికి అమర నాదమై..**

**పలికినదీ.. పిలిచినదీ..**

**పరవశమై నవమోహన రాగం..**

**పలికినదీ.. పిలిచినదీ..**